జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 8 | మార్చి | 2025 ◆ పేజీలు : 7

## అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



*కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 7, ప్రజా జ్యోతి :*
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలలో అర్హులకు మాత్రమే మంజూరు అవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, ధరణి దరఖాస్తులపై సంబంధిత అధికారులతో టెలికాన్ఫిరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పరిశీలనకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు, పంచాయతీ సెక్రటరీలు సమన్వయంతో పనిచేసి దరఖాస్తులు పరిశీలన చేపట్టాలన్నారు. ఎల్ వన్, ఎల్ టు,ఎల్ త్రీ లిస్టులను

మిగతా 2 లో...

● దర్జాగా కొనసాగుతున్న దందా ● నిబంధనలతో పనిలేదంటున్న ఘనాపాటీలు ● బంగారం, విలువైన దస్త్రాల తనఖానే ముఖ్యం? ● అధిక వడ్డీలు దండుకోవడమే వారి లక్ష్యమా! ● అమాయక ప్రజలను మోసం చేస్తున్న వైనం? ● వీరి చీకటి దందాకు కళ్లెం పడేనా! ● అధికారులు చర్యలు తీసుకునేనా?

2 లో..



# మనీ లాండరింగ్‌లో..
# 'ఆ'రుగురి హవా!



వాస్తవానికి ఎలాంటి వ్యాపారం చేయాలన్నా తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు తీసుకోని చేయాల్సి ఉంటుంది. కానీ ఇల్లందులో మాత్రం నిబంధనలు మాకెందుకు మా వద్ద డబ్బు ఉందనే ధీమాలో మని లాండరింగ్ అనే వ్యాపారాన్ని ఎంచుకోని, ప్రజల అవసరాలే ఆసరాగా చేసుకోని బాహాటంగానే దందాకు తెరలేపారు. ఆమ్ బజార్ అడ్డాగా కొందరు అందులో ప్రధానంగా ఆ అరుగురు రూ. కోట్లతో మనీ లాండరింగ్ దందా నిర్వహిస్తున్నట్లు వార్తలు గుప్పుమంటున్నాయి.

◆ ఇల్లందు, ప్రజాజ్యోతి



## ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమమే జిల్లా పోలీస్ లక్ష్యం : ఎస్పి

### వాలీబాల్ పోటీల ముగింపు వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఎస్పి రోహిత్ రాజు

### మొదటిసారి చత్తీస్గఢ్ రాష్ట్రం నుండి అధిక సంఖ్యలో పాల్గొన్న క్రీడాకారులు

*చర్ల, మార్చి 7, ప్రజాజ్యోతి :*
చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన మొదలయిన మండల స్థాయి వాలీబాల్ పోటీలు శుక్రవారం తో ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. మూడు రోజులు పాటు జరిగిన ఈ మండల స్థాయి వాలీబాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర సరిహద్దులోని

మిగతా 2 లో...

### బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గినప్పుడే
## మరింత సంక్షేమం సాధ్యం

### 38వ నిర్మాణాత్మక సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్




2 లో...




దశాబ్ద కాలంగా భగీరథ నీళ్ల కోసం ఎదురుచూస్తున్న ప్రజలు

నేటికీ చుక్క నీరు రాని వైనం..

అధికారులు కంటికి కనపడరు. చరవాణిలో చలనం ఉండదు.. ?

ఇది మన ఆర్డబ్ల్యూఎస్ అధికారుల తీరు తెన్ను ..

6 లో..

# భగీరథ భాగ్యం మెరుగని పల్లె ..

# గిట్టు బాటు ధరకే కోల్ టెండర్లు వేయాలి

**లారీ ఓనర్లకు గిట్టుబాటు ధర ఇచ్చి కాపాడండి**

*టేకులపల్లి, మార్చి 07, ప్రజాజ్యోతి :*



సింగరేణి సంస్థలో కోల్ ట్రాన్స్ పోర్ట్ టెండర్లు గిట్టుబాటు ధరకే వేయాలని కోయగూడెం టిప్పర్ లారీ ఓనర్స్ అసోషియేషన్ అధ్యక్షులు నేలవెల్లి నరసింహారావు ఆధ్వర్యంలో శుక్రవారం అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోయగూడెం ఓ.సి నుంచి రుద్రంపూర్ సిహెచ్ పి కి కోల్ ట్రాన్స్ పోర్ట్ టెండరు షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. ఈ టెండరును 1 టన్నుకి 176-50 రూ లు చెల్లించే విధంగా కాంట్రాక్టర్లు టెండరు వేయాలని అసోసియేషన్ ఈ సమావేశంలో తీర్మానం చేశారని తెలిపారు. టెండర్లు ఈ రేటుకు వేసి అసోసియేషన్ కి సహకరించాలని కోరారు. దీనిని విస్మరించి టెండర్ దక్కించుకునే స్వార్థం లో తక్కువ రేట్ కి వేసి కాంట్రాక్టర్లందరికి ఈ విషయాన్ని లిఖితపూర్వకంగా తెలియ జేస్తున్నట్లు తెలిపారు. ఈ టెండరును ఈ రేట్ ను వేసి అసోషియేషన్ సహకరించాలని కోరారు. దీనిని విస్మరించి టెండరు దక్కించుకునే స్వార్ధంలో తక్కువ రేట్ కి టెండరు వేస్తే బొగ్గు రవాణాను అడ్డుకుంటామని తెలపారు. గతంలో కొయగూడెం ఓసినుంచి ఇల్లందు హెచ్ పి కి తక్కువ రేటుకు వేసిన టెండరును 3నెలలపాటు అడ్డుకున్నామని తెలిపారు . తరువాత ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో ప్రభుత్వ పెద్దలు డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమక్షంలో కాంట్రాక్టర్లు, లారీ ఓనర్లతో చర్చలు జరపాలని ఈ ఒక్క టెండర్ ని కొనసాగించామని తెలిపారు . తదుపరి టెండర్లలో అసోషియేషన్ కు గిట్టుబాటు ధర చెల్లించేలా తమ వంతు సహకారం అందిస్తామని హామీ యిచ్చారని తెలిపారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మంది ఆధారపడి జీవనం సాగిస్తున్న లారీల వ్యవస్థను నిర్వీర్యం చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్, వీరన్న, సురేష్, నరేష్, బాలకృష్ణ, మల్లేష్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# వేసవికాలం దృష్ట్యా నిరంతర విద్యుత్ సరఫరాపై దృష్టి సారించిన విద్యుత్ అధికారులు

**పాల్వంచ పట్టణంలో నూతన ట్రాన్సార్మర్లు ఏర్పాటు**

*కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 7, ప్రజా జ్యోతి :*



వేసవికాలం దృష్ట్యా ప్రజలు కరెంటు కష్టాలు పడకుండా నిరంతర విద్యుత్ సరఫరా పై పాల్వంచ పట్టణంలోని ప్రాంతాలలో సుమారు 20 కొత్త ట్రాన్సార్మర్లను ఏర్పాటు చేసేందుకు స్థానిక సబ్ స్టేషన్ అధికారులు చర్యలు చేపట్టారు. పాల్వంచ సబ్ స్టేషన్ కు చెందిన అధికారులు ఎస్ ఇ మధుబాబు, డి ఈ నందయ్య, ఏఈ ప్రతాప్ కుమార్, ఎస్ ఇ మహేందర్ల ఆధ్వర్యంలో శుక్రవారం పాల్వంచ పట్టణంలోని ఐటీడీపీ కాంప్లెక్స్, కె ఎస్ పి రోడ్డు, రాంనగర్, బాపూజీ నగర్, వనమా కాలనీ, వికలాంగుల కాలనీ, నెహ్రూ నగర్, శాస్త్రి రోడ్డు పలు ప్రాంతాలలో కొత్త ట్రాన్సార్మర్లను ఏర్పాటు చేసి వాటిని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ అధికారులు మాట్లాడుతూ పాల్వంచ పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభా దృష్ట్యా, నూతన భవనాల కట్టడాలు, వేసవి కాలంలో తీవ్రస్థాయిలో ఉష్ణోగ్రత నమోదయి తరచూ ఏర్పడుతున్న లో వోల్టేజి సమస్యను దృష్టిలో పెట్టుకొని పాల్వంచ పట్టణ ప్రజలు విద్యుత్ సరఫరా పై ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొత్త ట్రాన్సార్మర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మరో రెండు రోజులలో పాల్వంచలోని వార్డులలో విద్యుత్తు సమస్యను గుర్తించి ఆయా ప్రాంతాలలో కూడా ట్రాన్సార్మర్లనుట్రాన్సార్మర్లను ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ సరఫరాకు ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్మెన్లు, జూనియర్ లైన్మెన్లు, లైన్ ఇన్స్పెక్టర్లు, హెల్పర్లు , సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా చైతన్య సదస్సు

**మహిళలు అన్ని రంగాలలో రాణించాలి**

**: తహసిల్దార్ వి . శకుంతల**

*ఆళ్ళపల్లి, మార్చి 7, ప్రజాజ్యోతి :*



ఆళ్ళపల్లి మండల పరిధిలోని అనంతోగు గ్రామంలోని బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం టి పి టి ఎఫ్ ఆళ్ళపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా చైతన్య సదస్సు ని టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ ఏజి హెచ్ ఎస్ జిహెచ్ఎం. సిహెచ్. భద్రమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... నేటి సమాజంలో మహిళలు కూడా అన్ని రంగాలలో రాణించాలని ఇప్పటికే చాలామంది మహిళలు చాలా రంగాలలో రాణిస్తున్నారని, ప్రభుత్వాలు కూడా మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నారని చెప్పారు. బాలికలు కూడా ఉన్నత చదువులు చదివి సమాజంలో గౌరవప్రదమైన వృత్తిలలో స్థానం సంపాదించి తల్లిదండ్రులకు గురువులకు పేరు ప్రాకృతలు తీసుకురావాలని ఆమె తెలిపారు.. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కొమరం శాంతారావు, మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, కేజీబీవీ ఎస్ఓ బి సరోజినీ, జెడ్ పి హెచ్ ఎస్ మర్కోడు జిహెచ్ఎం బాబులాల్, టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ రాంబాబు, ఏటి రాష్ట్ర నాయకులు ముడిగ సమ్మయ్య, టి పి టి ఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఈసం ముత్తయ్య, బానోతు భోజ్య, ఉపాధ్యాయులు భిక్షమయ్య, నెహ్రూ రామయ్య, మోహన్ బాబు, నాగమణి, సమ్మక్క, లక్ష్మి, వినోద, స్వర్ణ ,సుధా, అనిత, సంధ్యారాణి, భాగ్యశ్రీ ,రోజా, రమణి తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా హాస్పిటల్ పై దాడిని ఖండిస్తున్నాం

**అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి సాయన్న**

*భద్రాచలం టౌన్, మార్చ్ 7, ప్రజాజ్యోతి :*




భద్రాచలం ఏరియా హాస్పిటల్ పై పెట్రోల్ తో దాడి చేయటాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ప్రజాపంథ అనుబంధ సంఘం అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి సాయన్న తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మంచి జరగాలంటే పెట్రోల్ తో దాడి సరికాదని ,ప్రజా ఉద్యమాల ద్వారా ఏరియా ఆసుపత్రిని మార్చుకోవాలని, కొంతమంది కుట్రపూరితంగా ఈ దాడికి ఒడిగట్టి ఉంటారని అన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యం కోసం వెళ్లి సూపరెడెంట్ దృష్టికి తీసుకువెళ్తే ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే చూస్తున్నారని అన్నారు. జ్వరం మొదలుకొని, డెలివరీ కేసులు ఆపరేషన్లు చేస్తున్నారని, ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్ళకుండా ఆపుతున్నారని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేస్తున్నారని అది ప్రజలు గమనించాలని అన్నారు. కొంతమంది దాక్టర్లు పేద వాళ్లకు వైద్యం చేయకుండా కొత్తగూడెం, వరంగల్ కు రిఫర్ చేస్తున్నారని ఇవన్నీ భద్రాచలం ఏరియా ఆస్పత్రి సూపరెంటెంట్ మీద బురద జల్లి చెడ్డ పేరు తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని ఆంధ్ర తెలంగాణ నుంచి వచ్చిన కేసులను తగ్గేంతవరకు అబ్జర్వేషన్లు ఉంచి తగ్గించి పంపుతున్నారని, ప్రజల్ని ప్రభుత్వ ఆసుపత్రికి రాకుండా భయభ్రాంతులకు గురి చేయడానికి ప్రైవేటు ఆసుపత్రులకు మళ్లించడానికి ఆస్పత్రి పై పెట్రోల్ దాడి కుట్రపూర్వకంగా జరిగిందని, ఈ విషయాన్ని మెడికల్ అసోసియేషన్ ఖండించాలని అన్నారు.

## డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతాం

**– ఎస్బిఐ రీజినల్ సెక్రటరీ మల్లారెడ్డి**




*భద్రాచలం టౌన్, మార్చ్ 7, ప్రజాజ్యోతి :*

బ్యాంకులలో ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలని, బ్యాంకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మార్చ్ 24,25 తేదీల్లో యు ఎఫ్ బి యు ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెకు దిగుతామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ రిజినల్ సెక్రటరీ ఏం. మల్లారెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని క్యాడర్లలో నియామకాలు చేపట్టాలని, బ్యాంకుల్లో ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలని, ఐబీఏ లో పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే, పి ఎస్ బి ఎస్ లో వర్క్ మెన్లు, ఆఫీసర్లు, డైరెక్టర్ల పోస్టులను వెంటనే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్యలన్నిటినీ పరిష్కరించకపోతే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, రాజేష్, గౌతమి, శ్రీకాంత్, మోహిని, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ట్రాలీ వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం



*టేకులపల్లి, మార్చి07, ప్రజాజ్యోతి :*

టేకులపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో రూరల్ ట్రాన్స్ఫర్మేషన్ 18- 19 స్కీం ద్వారా వచ్చిన టాటా ఇంట్రా వి 30 నూతన ట్రాలీ ని స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఐటీడీఏ ద్వారా ఎస్బిఐ సౌజన్యంతో ట్రాలీ లబ్ధి పొందిన లచ్చతండా గ్రామానికి చెందిన బానోత్ అశోక్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, కాంగ్రెస్ నాయకులు ఇది గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదంలో అటవీశాఖ పార్క్ దగ్ధం

**-10 ఎకరాల వరకు కాలి బూడిదైన చెట్లు**





*ఇల్లెందు, మార్చి 7, ప్రజాజ్యోతి :*

మండలంలోని కోరగుట్ట సమీపంలో గల అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పార్క్ అగ్నికి ఆహుతైన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. 40 ఎకరాల విస్తీర్ణంలో గల ఈ పార్క్ సుమారు 10 ఎకరాల మేర కాలీ బూడిదైంది. కారు చిచ్చు ప్రమాదం సంభవించిందా లేదా ఎవరైనా కావాలనిపు పెట్టారా అనే విషయంలో సందిగ్ధం నెలకొంది. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ పార్క్ అగ్నితో కాలి బూడిద కావడంతో పార్క్ కళావిహీనంగా తయారైంది. కాగా పార్కు కాలిపోతున్న విషయం తెలియడంతో ఫైర్ సిబ్బంది వచ్చి మంటలను ఆర్పినట్లు తెలుస్తుంది. పార్కులో అగ్నిప్రమాదం జరిగిన విషయమై అటవీ శాఖ అధికారులు విచారణ చేపట్టారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసార్చన

**రామయ్య ను దర్శించుకున్న తపాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వీణ కుమారి**





*భద్రాచలం, మార్చి 7, ప్రజాజ్యోతి :*

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి శుక్రవారం సందర్భంగా అంతరాలయంలో ఆర్జిత సేవలో భాగంగా స్వర్ణ తులసి అర్చన పూజ నిర్వహించారు. ఈ సేవలో ఆధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే నిత్య కల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన పూజ, పుణ్యహావచనం, కంకణధారణ, జీలకర్రబెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనంను వైదిక సిబ్బంది నిర్వహించారు. తపాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ వీణ కుమారి శుక్రవారం రామయ్య ను దర్శించుకున్నారు . ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి, ఆలయ పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, భక్తులు పాల్గొన్నారు.

## సెహబాష్ రాహుల్ ..!

**ఆదర్శం కెరీర్ గైడెన్స్**

**పిఓ ను అభినందించిన సెక్రటరీ**

**రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏల్లో కెరియర్ గైడెన్సు ప్రోగ్రాం అమలు**






*భద్రాచలం, మార్చి 7(ప్రజాజ్యోతి ):*

భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని విద్యా సంస్థల్లో పదో తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న కెరియర్ గైడెన్సు ప్రోగ్రాంను రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏల పరిధిలోని గిరిజన విద్యా సంస్థల్లో అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏల పీవోలను గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి శరత్ ఆదేశించారు. భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ ఆలోచన వినూత్నంగా ఉందని, ఇది విద్యార్థులకు ఎంతో ప్రయోజనకవరంగా ఉంటుందని అన్నారు. ఈ ప్రోగ్రాంను ఆయన శరత్ మెచ్చుకోవడంతో పాటు పీవో రాహుల్ ను అభినందించారు. గిరిజన విద్యా సంస్థల్లో ప్రగతికి ఇప్పటికే అనేక విద్యా సంస్కరణలు తీసుకొస్తున్న పీవో చేపట్టిన మరో సంస్కరణ సత్ఫలితాలను ఇవ్వడంతో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్ పీవో రాహుల్ ను ప్రత్యేకంగా అభినందించారు.

## భక్తుల రద్దీ ఉన్న ప్రాంతాల్లో అధికంగా మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలి

**భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్**





*భద్రాచలం, మార్చి 7, ప్రజాజ్యోతి :*

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణం, పట్టాభిషేకంకు తరలివచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా ముఖ్య కూడళ్లలో భక్తులు అధికంగా బస చేసే ప్రదేశాల్లో తాతాల్కిక , శాశ్వత ప్రాతిపదికన మరుగుదొడ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. శుక్రవారం భద్రాచలంలో కాపా రామలక్ష్మి, బస్టాండు, జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, పార్కు పక్కన ఉన్న తాత్కాలిక, శాశ్వతంగా నిర్మిస్తున్న మరుగుదొడ్ల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ భక్తులు బస చేసే ప్రదేశాలలో నీటి సమస్య రాకుండా టాయిలెట్లు నిర్మించాలని, అలాగే స్నానాలు గదులు కూడా అందుబాటులో ఉండాలని అన్నారు. గ్రామ పంచాయతీ ద్వారా నిర్మాణం చేపడుతున్న సులభ్ కాంప్లెక్సు తాత్కాలిక మరుగుదొడ్ల పనులు ఆధిక సిబ్బందిని నియమించి ఈ నెల 25 వరకు పూర్తి కావాలన్నారు. అంతకు ముందు ఎఎంసీ కాలనీ, మనుబోతుల చెరువు దగ్గర ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలించి అక్కడ నివసిస్తున్న కుటుంబాలతో వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సమస్య విద్యుత్తు సమస్య తీవ్రంగా ఉందని నివసిస్తున్న కుటుంబ సభ్యులు పీవో దృష్టికి తీసుకురాగా మిషన్ భగీరధ ద్వార మంచి నీటి సౌకర్యం కల్పించడానికి ఏర్పాట్లు చేయాలని ఏఈఈని ఆదేశించారు. అలాగే గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో నిర్మిస్తున్న డైనింగ్ హాలు పనులను ఆయన పరిశీలించారు. త్వరలో భద్రాచలంకు మంత్రుల పర్యటన ఉన్నందున తప్పనిసరిగా పాఠశాలల్లో తనిఖీ చేయవచ్చని అందుకు హెచ్ఎం, వార్డెన్లు అప్రమత్తంగా ఉండి కొత్తగా రూపొందించిన మెనూ ప్రకారం పిల్లలకు ఆహారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ చంద్రశేఖర్, డీఈ హరీష్, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ సంబురాలు

**మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుంది..**

**మహిళలకు ఏక్షణంలో ఫోన్ చేసినా రక్షణ కల్పిస్తాం**

**జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనిన**



*టేకులపల్లి, మార్చి 7, ప్రజాజ్యోతి :*

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సం దర్భంగా శుక్రవారం టేకులపల్లి మండలం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఐఎస్జిఎఫ్), ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనిన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ఏ క్షణంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా తమకు టోల్ ఫ్రీ నెంబర్ 181 కు ఫోన్ చేస్తే అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మహిళలు ఎందులోనూ తక్కువ కాదని అన్నిటిలో మహిళా శక్తి గొప్పదన్నారు. ఈ సందర్భంగా స్వర్ణలత లెనినా తో పాటు, నవీన్ – సబితా చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ప్రమీల నాగరాజులకు షీల్డ్ బహూకరించి, శాల్వాతో సన్మానించారు. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ పొగాకు లక్ష్మి, సీడీపీఓ తార, స్కూల్ హెచ్.ఎం. జ్యోతిరాణి, టీచర్ పద్మ, అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి,విజయ, అంజలి,నసీంమ్ పాషా, కళ్యాణి, శ్రీదేవి లను కూడా సన్మానం చేశారు. ఐ ఎస్ జి ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు లోగాని శ్రీనివాస్, రాష్ట్ర కో ఆర్డినేటర్ మహ్మద్ ఖాసీంలు సారధ్యం వహించారు.

## అధిక ఉత్పత్తి, ఆధునిక రక్షణ సాంకేతికత లో ఆస్ట్రేలియాతో ముందడుగు

**ఆస్ట్రేలియా కంపెనీల ప్రతినిధులతో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**



*కొత్తగూడెం సింగరేణి , మార్చి 07, ప్రజాజ్యోతి :*

బొగ్గు మైనింగ్ లో అధికోత్పత్తి, యంత్రాలు, ఆధునిక రక్షణ సాంకేతికతలో ఆస్ట్రేలియా కంపెనీలతో ముందడుగు వేస్తామని సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శుక్రవారం సాయంత్రం 13 ఆస్ట్రేలియా కంపెనీల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ రానున్న కాలంలో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందని, కనుక భారీ ఖనిజ ఉత్పత్తి యంత్రాలను, అత్యాధునిక రక్షణ, భద్రత వ్యవస్థలను సింగరేణి సమకూర్చుకునే ఉద్దేశంతో ఉందన్నారు. అలాగే సోలార్ విద్యుత్తు ఉత్పాదనను కంపెనీ భారీగా పెంచే ఆలోచన చేస్తుందని, విద్యుత్తును నిల్వ ఉంచుకునే బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టంలకు కూడా తమ వద్ద అవకాశం ఉంటుందని అన్నారు. ఇంకా సింగరేణి సంస్థ చేపట్టనున్న పలు వ్యాపార విస్తరణ చర్యలను కూడా ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ వ్యాపార విస్తరణ చర్యలకు అవసరమైన యంత్రాలు, వ్యవస్థల ఏర్పాటుకు ఆస్ట్రేలియన్ కంపెనీలు సహకరించవచ్చని సూచించారు. ఆస్ట్రేలియా కంపెనీల ఉత్పత్తులను పరిశీలించి మేలైన , లాభదాయకమైన వాటికి అవకాశం ఇవ్వటం జరుగుతుందన్నారు. లాంగ్ వాల్ టెక్నాలజీ, ఇతర సాంకేతికతల్లో, ఓపెన్ కాస్ట్ గనుల్లో ఓబీ బొగ్గు తవ్వకాన్ని మరింత సమర్థంగా నిర్వహించేందుకు, ఉత్పాదకత పెంచేందుకు అవకాశం ఉన్న యంత్ర పరిజ్ఞానం అవసరమై ఉందన్నారు. అలాగే మెరుగైన డంపుల భద్రత, సమాచార వ్యవస్థలకు కూడా తమ వద్ద అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ విదేశాల్లో ఖనిజాల ఉత్పత్తికి సిద్ధంగా ఉందని, ముఖ్యంగా కీలక ఖనిజాలను ఉత్పత్తి చేయడానికి లాభసాటి భాగస్వామ్యాన్ని సింగరేణి కోరుకుంటుందని తెలియజేశారు. ఆస్ట్రేలియా దేశం నుంచి విచ్చేసిన 13 కంపెనీల ప్రతినిధులు తమ తమ ఉత్పత్తులను సాంకేతికతలను గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సింగరేణి సంస్థ తరఫున సీఎండీ ఎన్. బలరామ్ తో పాటు డైరెక్టర్ (ఈ అండ్ ఎం) డి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్. వి.సూర్యనారాయణ, డైరెక్టర్ (పి&పి) కె. వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్, జీఎం కో–ఆర్డినేషన్ ఎస్డిఎం సుభాని, జీఎం (సిపిపి) మనోహర్, ఒరిసెంట్, విల్సన్ మైనింగ్ సర్వీసెస్, మైన్సెట్, డీటీఎన్ ఏసియా పసిఫిక్, ఆర్ ఎం ఈ గ్లోబల్, మినరల్ టెక్నాలజీస్, తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అమ్మ నీకు వందనం

ఎల్లలు దాటిన సేవలకు సత్కారం

శభాష్ భానోత్ జ్యోతి

మహిళా దినోత్సవ సందర్భంగా ప్రజా జ్యోతి అందిస్తున్న స్పెషల్ స్టోరీ













**లక్ష్మీదేవి పల్లి, ఫిబ్రవరి 7, ప్రజా జ్యోతి :**

ప్రజా సేవ చేయాలని సంకల్పం మదిలో గట్టిగా ఉండటమే ఆమె లక్ష్యం. ఆమె చేస్తున్న ఉద్యోగానికి బాధ్యతగా చేయాలన్నది ఆమె దృఢ సంకల్పం. అందుకే ఆమె కులం చూడదు మతం చూడదు. పరిమళించిన ఆమె మానవత్వం అడుగు ముందుకు వేసింది. అడవిలో ఎలాంటి ఆధరణనకు నోచుకోకుండా ఉన్న అడవి బిడ్డలకు ఆసరాగా నిలిచింది. ఆమె చేస్తున్న కొలువు భారమైనప్పటికీ బాధ్యతగా ఎల్లలు దాటుతూ సేవలను అందిస్తుంది. పెద్దల నుంచి ఎన్నో సత్కారాలు అద్దుతున్నప్పటికీ అనుకున్న లక్ష్యాన్ని సాధించడంలో ఆ సత్కారాలను ఆమె ముందు చిన్నదిగా అయిపోయాయి. ఆమె ఎవరో కాదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల తండా కు చెందిన అతి సాధారణ అంగన్ వాడి ఉపాధ్యాయురాలు బానోతు" జ్యోతి"పై మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజా జ్యోతి అందిస్తున్న స్పెషల్ స్టోరీ. పుట్టిన గిరిజన తండాలో ప్రతి ఒక్క మహిళా చదువుకోవాలి ఆర్థికంగా ఎదగాలని అనేదే ఆమే సంకల్పం . ఆమె గత కొన్నేళ్లుగా నిరీక్షణ చేసింది. తాను చదువుకున్న చదువుకి చిన్నపాటి ఉద్యోగం అంగన్వాడి ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యింది. తానున్న ఇంటికి దట్టమైన దండకారణ్యంలో బతుకు జీవుడ అంటూ తలదాచుకోవటానికి వచ్చిన చత్తీస్గడ్ వలస గొత్తి కోయా కుటుంబాలకు అన్ని తానై నిలిచింది. డొక్క చిక్కి పౌష్టికాహార లోపంతో ఎండిపోతున్న బాల్యానికి నేనున్నాను అంటూ ధైర్యం ఇచ్చింది. అందరూ చదవాలి అందరూ ఎదగాలి అనే నినాదంతో ఆమె చేసిన అకుంఠిత దీక్ష సఫలీకృతమైంది. అడవిలో ఉన్న గొత్తి కోయ పిల్లలకు అమ్మగా అత్తగా, అక్కగా నిలిచింది. తల్లిదండ్రులతో అక్షర జ్ఞానాన్ని వదిలి అడవి బాట పడుతున్న పిల్లలను చేరదీసి అజ్ఞానంనుంచి అక్షరజ్ఞానం వైపుకు మళ్ళించింది. ఆ అంటే అడవి కాదని ఆ అంటే అంగన్ వాడి కేంద్రమని పిల్లలను ఛత్తీస్గడ్ వలస గొత్తి కోయ అంగన్వాడి కేంద్రానికి రప్పించి పౌష్టికాహారంతో పాటు విద్యాబుద్ధులు నేర్పించడంలో తనకు తానే సాటి అని నిరూపించుకుంది. ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడకొచ్చి బతుకుతున్న వారి కోసం మనకెందుకులే అని అనిపించుకోకుండా ప్రభుత్వ మిచ్చిన బాధ్యతను అక్షరాల రుజువు చేసింది. అంగనవాడి కేం ద్రం అంటే అన్ని రకాల సౌకర్యాల గు డి అని నిరూపించింది. అనాగరికత జీవితాలకు నాగరికతను నేర్పించడంలో అడవిలో బతుకుతున్న వారి జీవన సంస్కృతికి మార్పును తీసుకొచ్చింది. అందుకే ఓ మహిళ నువ్వు సాధించలేనిదీ ఏదీ లేదని నిరూపించింది. బానోతు జ్యోతి కి మహిళా దినోత్సవ సందర్భంగా అందరూ మనసారా చెబుదాం ఓ మహిళ నీకు వందనం.

# హాస్టల్లో తయారుచేసిన భోజనమును పరిశీలిస్తున్న కలెక్టర్

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 7, ప్రజా జ్యోతి**

పాల్వంచ మండలం పాత పాల్వంచ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలను ఆకస్మికంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మధ్యాహ్న భోజన మెనూను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో భోజనం చేస్తూ కలెక్టర్ వారితో మమేకమై వారి బాగోగులను మరియు భోజనం పై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఆహారాన్ని తీసుకునే ముందు చేతులను సబ్బుతో పరిశుభ్రంగా కడగాలని ఆయన సూచించారు. ఆహారాన్ని వదిలివేయరాదని, చక్కని ఆరోగ్యానికి ఆహారం సహకరిస్తుందని ఆయన చెప్పారు. పౌష్టిక ఆహారం పట్ల అవగాహన పెంచుకోవాలని, పౌష్టికాహారాన్ని ముఖ్యంగా బాలికలు విధిగా తీసుకోవాలని కలెక్టర్ బోధించారు. ఆహార పదార్థాలను వృధా చేయరాదని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని కోరారు. ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను బాగా గ్రహించాలని అందుకు ఏకాగ్రత అవసరమని కలెక్టర్ అన్నారు. పాఠ్యాంశాలలో సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ వంట వండే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత్రలను ప్రతిరోజూ శుభ్రం చేయాలని సూచించారు. మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని తెలిపారు.చిన్నారులకు



అందించే భోజనం నాణ్యత విషయంలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. పాఠశాలకు మంజూరైన స్పోర్ట్స్ మెటీరియల్ కిట్లను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకం అమలను సరళతరం చేసేందుకు, అనుకూలంగా భోజనం చేసేందుకు వీలుగా కిచెన్ సెట్, ఐరన్ పొయ్యి ఏర్పాటు, బల్లలు, బెంచీలు మరియు విద్యార్థులకు ప్రత్యేకంగా లంచ్ బాక్స్ తో కూడిన బ్యాగ్ ను ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించి, నివేదికలు అందించాల్సిందిగా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా కోఆర్డినేటర్ సైదులు, సతీష్ కుమార్, ఎంఈఓ రామ్మూర్తి, ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెండింగ్ జీతాలను విడుదల చేయాలి

**టేకులపల్లి,మార్చి07,ప్రజాజ్యోతి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతినెల గ్రీన్ ఛానల్ ద్వారా 2025 జనవరి ఫస్ట్ తారీకు వేతనాలు చెల్లిస్తామని ప్రకటించి రెండు నెలలు గడిచిన పెండింగ్ జీతాలను కార్మిక ఖాతాలలో జమ చేయకపోవడం దారుణమని వెంటనే పెండింగ్ జీతాలను విడుదల చేయాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మాలోత్ సతీష్ ఆధ్వర్యంలో శుక్రవారం టేకులపల్లి ఎంపీడీవో కి వినతిపత్రం అందజేశారు. మండల అధ్యక్షులు బాధవత్ వీరన్న ,మండల ప్రధాన కార్యదర్శి బోడా ప్రవీణ్ , సిఐటియు మండల నాయకులు కడుతుల వీరన్న, గ్రామపంచాయతీ సిబ్బంది శివ, బోడకా, వెంకటేష్, బాలాజీ, నాను, అనిల్ ,చింగి పాల్గొన్నారు



# జిల్లాపరిషత్ బాలికల పాఠశాలకు రూ.25 వేల వస్తువుల అందజేత

**భద్రాచలం, మార్చి 7(ప్రజాజ్యోతి) :**

భద్రాచలంలోని ప్రభుత్వ జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు రూ.25 వేలు విలువ చేసే వస్తువులను సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కొత్తగూడెం వారు అందజేశారు. పాఠశాలలో తాగునీటి అవసరాల కోసం వాటర్ డిస్పెన్సరీ, కుర్చీలు, సీలింగ్ ఫ్యాన్లు అందించారు. పాఠశాల హెచ్ఎం రమ, తెలంగాణ సీనియర్ సిటిజన్ కార్యదర్శి బి. వెంకటేశ్వరరావు, ఎంవిఎస్ఎస్ నారాయణ, నిరంజన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన వారితో మొక్కలు నాటించిన న్యాయమూర్తి

## మొక్కలు నాటిన న్యాయమూర్తి శివనాయక్



**భద్రాచలం, మార్చి 7(ప్రజాజ్యోతి ):**



భద్రాచలం, బూర్గంపాడు పోలీసు స్టేషన్ల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన ముద్దాయిలతో సామాజిక సేవలో భాగంగా కోర్టు ఆవరణలో మొక్కలు నాటాలని భద్రాచలం ప్రధమశ్రేణి న్యాయమూర్తి శివనాయక్ తీ ర్పు వెల్లడించారు. ముద్దాయిలు జరిమానాతో పాటు సామాజిక సేవలో భాగంగా శుక్రవారం కోర్టు పరిసరాల్లో వివిధ రకాల మొక్కలు నాటారు. అలా గే న్యాయమూర్తి శివనాయక్ సైతం కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు.

# వైభవంగా రుక్మిణి,వేణుగోపాల స్వామి తిరుకల్యాణోత్సవం





**భద్రాచలం టౌన్, మార్చి 7(ప్రజాజ్యోతి ):**

భద్రాచలం పట్టణంలో గల శ్రీకృష్ణ దేవాలయంలోరుక్మిణి సమేత వేణుగోపాల స్వామి తిరు కళ్యాణ మహోత్సవము అత్యంత వైభవముగా నిర్వహించారు.శుక్రవారం ఉదయం 8:00 గంటలకు అభిషేకంతో ప్రారంభమై, అలంకరణ ,పూజలతో,సాయంత్రం 5:30 నుండి 7:00గంటలకు కళ్యా ణం మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం సుమారు 600 మంది పైగా భక్తులు,ఈ తిరు కళ్యాణ మహోత్సవం ను తిలకించారు.అనంతరంస్వామి వారి అన్నదాన మహోత్సవ కార్యక్రమంలో సుమారు 600 మందికి పైగా భక్తులు పాల్గొన్న అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్,బొల్లి వెంకట రాజు,నిర్వహకులు మల్లెల సత్యనారాయణ కమిటీ సభ్యులు, పదిలం శ్రీను, కనక రాజు, రామకృష్ణ,సాంబ, శ్రీరామ్,తుపాకుల శ్రీను,పద్మావతి, వెంకటేశ్వరరావు గారు,తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ దొంగతనాలు చట్టరీత్యా నేరం

### మోసపూరిత వ్యక్తుల మాటలు నమ్మకండి

**అశ్వారావుపేట, మార్చి 07, ప్రజాజ్యోతి:** విద్యుత్ దొంగతనాలు చట్టరీత్యా నేరమని, కొందరు మోసపూరిత వ్యక్తులు వినియోగదారులను తప్పుదోవ పట్టించేందుకు తప్పుడు మాటలు చెప్తారని వారిని నమ్మవద్దని విజిలెన్స్ ఇన్స్పెక్టర్ కె .వినోద్ అన్నారు. శుక్రవారం పత్రికలకు విడుదల చేసిన ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొందరు వ్యక్తులు విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ మీటర్ లో రీడింగ్ తక్కువ వస్తుందని, డబ్బులు కట్టాల్సిన అవసరం లేదని మాయ మాటలు చెబుతూ మోసం చేస్తున్నారని అటువంటి వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ దొంగతనాలు జరుగుతున్నాయని విజిలెన్స్ పోలీస్, విద్యుత్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో అకస్మిక తనిఖీలు చేస్తున్నామని నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ మీటర్ మార్పు చేస్తామని, రీడింగ్ మారుస్తామని ఎవరైనా వ్యక్తులు వినియోగదారులను సంప్రదిస్తే వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యుత్ దొంగతనాలను అరికట్టేందుకు ప్రజల సహకారం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విజిలెన్స్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు చెల్లించాలి

### గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు చిక్కుల శ్రీను, గంటా శ్రీనివాసరావు




**ములకలపల్లి, మార్చి 07, ప్రజాజ్యోతి:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు చెల్లించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్ష కార్యదర్శులు చిక్కుల శ్రీను, గంటా శ్రీనివాస రావు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో రేవతికి మెమొరండం అందజేశారు. గ్రామపంచాయతీలలో వివిధ రకాల పరిశుద్ధ్య పనులు చేస్తూ గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు సేవలు అందిస్తున్నారని గ్రామపంచాయతీ కార్మికుల శ్రమను గుర్తించి ప్రభుత్వ ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా కార్మికులకు వేతనాలు చెల్లిస్తామని ఇచ్చిన హామీ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. కార్మికుల వేతనాల పెండింగ్ బిల్లులలో జరుగుతున్న జాప్యాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎస్ టి ఓలలో నిలిచిపోయిన కార్మికుల వేతనాలను కార్మికుల అకౌంట్స్ లో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు, వర్క రుక్మధరావు, జేవీసీ నాయకులు గద్దల మహేష్, బైటి అశోక్, మేకల రమేష్, కొక్కర గడ్డ సతీష్, పోక్కిలి నరేష్, సాయిరత్న, వగ్గేల దారయ్య, చనగాని శంకర్, వెలకం రాఘవయ్య, దుబ్బ భాస్కర్, బత్తుల సంజీవరావు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మరమ్మతులు కారణంగా విద్యుత్తు అంతరాయం

### వినియోగదారులు సహకరించండి.. ఏడిఈ వెంకటరత్నం

**అశ్వారావుపేట, మార్చి 07, ప్రజాజ్యోతి:** మరమ్మతులు కారణంగా 33/11కేవీ అశ్వారావుపేట సబ్ స్టేషన్ ల పరిధిలో గల వినియోగదారులకు ఉదయం 8:30 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, అందువలన వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ ఏడిఈ వెంకటరత్నం ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# భగీరథ భాగ్య మెరుగని పల్లె ..

**దశాబ్ద కాలంగా భగీరథ నీళ్ల కోసం ఎదురుచూస్తున్న ప్రజలు**

**నేటికీ చుక్క నీరు రాని వైనం..**

**అధికారులు కంటికి కనపడరు. చరవాణిలో చలనం ఉండదు.. ?**

**ఇది మన ఆర్డబ్ల్యూఎస్ అధికారుల తీరు తెన్ను ..**






**చర్ల, మార్చి 7, ప్రజాజ్యోతి :** భగీరథ నీళ్లు ఇంటింటికి రాకపోతే ఓట్లు అడగం అంటూ గత ప్రభుత్వం చెప్పింది, ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా ఖచ్చితంగా ఉండాల్సిందే అంటూ ప్రస్తుత ప్రభుత్వం చెబుతున్నా, ప్రభుత్వాలు చెబుతున్న మాటలు పూర్తిస్థాయిగా చేతలు రూపంలోకి దాల్చడం లేదు. ప్రజలకు మంచినీటి సరఫరా కోసం గత 11 సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం తెరాస ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన భగీరథ మంచినీటి సరఫరా పథకాన్ని రాష్ట్రంలోని నలు మూలల గ్రామాల్లోసైతం ఎంతో కొంత సరఫరా చేస్తున్నప్పటికీ , నేటి వరకు చుక్క నీరు కూడా అందకుండా భగీరథ నీళ్లు నేటికీ అందని ద్రాక్ష గానే ఎదురుచూస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని గొంపల్లి గ్రామ ప్రజలు.

**పంచాయితీ నీళ్ల సరఫరాతోనే కాలం వెళ్లదీస్తున్న ప్రజలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని గోదావరి పరివాహక ప్రాంత తీరంలో ఉన్నటువంటి గొంపల్లి గ్రామ ప్రజలకు నేటికీ భగీరథ నీళ్లు అంటే అందని ద్రాక్ష గానే ఉంది. ఆ గ్రామానికి సక్రమమైన నీటి సరఫరా ఉండదు. డ్రైనేజీ ఉండదు. రోడ్లకు ఇరువైపులా గుంటలమయం, బురద మయం, పశుపక్షాదులు పొర్లుతూ బురద నీరు నిల్వ ఉండేలా గోతులు, సరిగ్గా గోతుల కిందనే పంచాయితీ మంచినీటి సరఫరా పైపులైను పోరపాటున పైపులైను ఎక్కడైనా పగిలి వాటర్ లీక్ అయితే ఈ బురద నీరంతా పైపుల్లోకే. ఇది గమనించలేని ప్రజలు అవే పానకంలా ఆస్వాదిస్తూ వినియోగిస్తున్నారు. గ్రామ ప్రజల గ్రహచారం బాగాలేక ఏదైనా ఒకరోజు మోటారు చెడిపోతే ఆ మోటారు పీకి మరల రిపేరు చేయించి తీసుకొచ్చి వేసే అంతవరకు ప్రజలు నీళ్లకు అల్లాడాల్సిందే .

**ప్రజల ఆరోగ్యం పట్టని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు**

చర్ల మండలంలోని గొంపల్లి గ్రామంలో భగీరథ నీళ్లు నేటికి రావడం లేదనే నిజం మండల ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులకు తెలిసినా , ప్రజలు ఏమైపోతే మాకేం లే అనే ధోరణి లో వ్యవహరిస్తున్నారు. భగీరథ నీటి సరఫరా మొదలుపెట్టి నేటికి 11 సంవత్సరాలు అవుతున్నా , మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న గ్రామాన్ని పట్టించుకోకపోతే మారుమూల పల్లెల్లో ఏ మేరకు సరఫరా చేస్తున్నారనే దానిపై ప్రజలు పెదవి విరుస్తున్నారు. గొంపల్లి గ్రామంలోని ప్రజలు గ్రామపంచాయతీ సరఫరా చేస్తున్నటువంటి నీటిని వినియోగిస్తూ ఆరోగ్యాలు దెబ్బతింటున్నా చేసేదేమీ లేక ఆ నీటిని వినియోగించాల్సి వస్తోంది. ఇదంతా చోద్యం చూస్తూ ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు కాలం వెల్లదీస్తున్నారే తప్ప ప్రజల ఆరోగ్యం పై ఏమాత్రం దృష్టి పెట్టక మురుగునీరు సేవిస్తే ప్రజల ఆరోగ్యం ఎలా ఉంటుందో తెలిసి కూడా తాత్సారం చేస్తున్నారు.

**అలంకారప్రాయంగా మిగిలిపోయిన వాటర్ ట్యాంక్**

భగీరథ మంచినీటి సరఫరా కోసం ఏర్పాటుచేసిన ట్యాంక్ నేటికీ గ్రామంలో అలంకారప్రాయంగా మిగిలిపోయింది. గత ఐదు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకుకు సప్లై మాత్రం ఇచ్చారు. కానీ గ్రామంలోని పేద ప్రజలకు, ఏ ఒక్క ఇంటికి నీరు అందేలా వినియోగంలోకి తేలేక పోయారు. దీంతో ఆ గ్రామంలోని ప్రజలు భగీరథ నీళ్ళు దక్కే భాగ్యం మాకు లేదా అంటూ చిన్న పుచ్చుకుంటున్నారు.

**కంటికి కనబడరు.. చరవాణిలో చలనం ఉండదు..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులకు ప్రజా జ్యోతి ఎన్నిసార్లు ఫోన్ చేసినా కనీసం ఖచ్చితమైన సమాచారం ఇవ్వకుండా మాపై అధికారులతో మాట్లాడండి అంటూ దాటవేస్తున్నారు. పోనీ జిల్లా స్థాయి అధికారులకైనా విషయాన్ని చేరవేద్దామని ప్రయత్నం చేసినా ఆర్ డబ్ల్యు ఎస్ లోని రెండు కేటగిరీల ఉన్నతాధికారులకు ప్రజాజ్యోతి ఫోన్ చేయడం జరిగినప్పటికీ కనీసం ఏ ఒక్క అధికారి కూడా స్పందించకుండా ఏమాత్రం చలనం లేకుండా అధికారులు ఉన్నారంటే, వారి పనితీరుని మెచ్చుకోవాల్సిందే. పాత్రికేయ వృత్తిలో ఉండి ఫోన్ చేస్తేనే ఫోన్ ఎత్తకపోతే సామాన్య ప్రజలకు ఈ అధికారులు ఏమాత్రం అందుబాటులో ఉంటారనేది ఆలోచించదగ్గ విషయం. నేటికైనా భగీరథ నీటికి సంబంధించిన ఉన్నతాధికారులు స్పందించి గొంపల్లి గ్రామంలో భగీరథ మంచినీటి సరఫరా, ఇంటింటి నల్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రతి ఒక్కరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి



**ములకలపల్లి, మార్చి 07, ప్రజాజ్యోతి:** నిరక్షరాస్యులుగా ఉన్న 15 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఎం ఐ ఎల్ పి ప్రాజెక్టు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ సి హెచ్ అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ అధ్యక్షతన అక్షరాస్యత ఎంఐఎల్పి మండల కమిటీ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ ప్రాజెక్టు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ సీహెచ్ అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడారు. 15 సంవత్సరాలు పై బడిన వారి నుండి వృద్ధుల వరకు చదుకోవాలన్నారు. జిల్లాలో ఒక లక్ష అరవై వేల మంది నిరక్షరాస్యులుగా ఉన్నారని, మొదటి విడతలో భాగంగా 25 వేల మందిని వరకు అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. ములకలపల్లి మండలంలో 1250 మంది ఉన్నారని వారికి బోధించడానికి ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యులు, ప్రతి ఐదు మంది నిరక్షరాస్యులకు ఒకరు చొప్పున 250 మంది బోధకులుగా బాధ్యత వహించి బోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి సత్యనారాయణ, ఎపిఓ టి. అరుంధతి, ఏ పి ఎం కే సంపత్ కుమార్ హెచ్ ఎం బి శంకర్, కమిటి సభ్యులు, ఐకేపి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవం



**ములకలపల్లి ,మార్చి 07, ప్రజాజ్యోతి:** టిజిటిటిఎ ఫ్, టీజియుటిఎఫ్ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని పూసగూడెం రైతు వేదిక నందు శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధిగా స్థానిక ఎంపిడిఓ మహిళ ఉపాధ్యాయులు రేవతి హాజరై మాట్లాడారు. మహిళలు ఉద్యోగ, ఉపాధ్యాయ, వైద్య, విద్య, వైజ్ఞానిక రంగాలలో ముందుండాలని సూచించారు. బాలికల విద్యను ప్రోత్సహించినప్పుడే అది సాధ్యమవుతుందని అన్నారు. ఉపాధ్యాయినీలు బాలికల విద్యను ప్రోత్సహించాలని సూచించారు. మహిళా ఉపాధ్యాయులకు పూసుగూడెం కాంప్లెక్ హెచ్ ఎం అధ్యక్షతన ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి సత్యనారాయణ, టిజిటిటిఎఫ్ రాష్ట్ర గౌరవ సలహాదారు బి శంకర్ నాయక్, జిల్లా మహిళా అధ్యక్షులు శ్రీమతి జ్యోతి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు తేజావత్ శ్రీనివాస్, మరియు మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు తేజావత్ మాలు నాయక్, మెండి కిషోర్, లావుద్యా అశోక్, గుగులోత్ గోపి, నాయకులు అరవపల్లి సత్యనారాయణ, కె శ్రీరామ్ నాయక్, సెక్రెటరీలు మాధురి, శ్వేతా మహిళా ఉపాధ్యాయులు వెంకటరమణ, సరోజ, జయమణి, అనిత, విజయ, విజయలక్ష్మి , శ్యామల ,స్వరూప రాణి, రాధా, రాధిక, సునీత , హేమలత, సుజాత, ఈశ్వరి, కృష్ణకుమారి, శారద అనసూయ, జానకి , రమాదేవి, భారతి, రాజమ్మ, రాజశ్రీ, పాల్గొన్నారు.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన వాలు పోస్టర్లు







## అనుమానితుల సమాచారం ఇద్దాం పోలీస్ శాఖకు సహకరిద్దాం

*టేకులపల్లి,మార్చి 07, ప్రజాజ్యోతి :*

మండలంలోని బోడు పోలీస్ స్టేషన్ పరిదిలో గల ఆ దివాసి వలస గ్రామాలైన సిద్దరాం, మోట్లగూడెం, నాగరం జోగు ,ఆదివాసి గ్రామాలైన పాతర్లగడ్డ, మొ రుట్ల, కొప్పురై, ఒడ్డుగూడెం, రామచంద్రుని పేట, గ్రామాలలో మావోయిస్టులు వ్యతిరేకంగా వెలసిన వాలు పోస్టర్లు కలకలం రేపుతున్నాయి. ఈ వాలు పోస్టర్లు ట్రైబల్ యూత్ అసోసియేషన్ పేరుతో వెలవడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. శాంతియుతం జీవనం మన హక్కు అనుమానితులు ఉంటే పోలీస్ శాఖకు సమాచారం ఇచ్చి సహకరిద్దాం, మావోయిస్టుల వద్దు అభివృద్ధి ముద్దు అంటూ బుధవారం వాలు పోస్టర్లు వెలిశాయి. ఇన్నాళ్లు ప్ర శాంతంగా ఉన్న వలస ఆదివాసీ గ్రా మాలలో ఒక్కసారిగా మావోయిస్టుల కు వ్యతిరేకం గా ట్రైబల్ పేరుతో వా లు పోస్టర్లు వేలవడంతో వాల స ఆదివాసీ గ్రామప్రజలు ఒక్కసారిగా ఉలికిపడ్డారు.



# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారే

### ఏప్రిల్ 15 నాటికి ఇండ్ల నిర్మాణం పూర్తిచేయాలి





*ములకలపల్లి, మార్చి 07, ప్రజాజ్యోతి:*

మండల పరిధిలోని చాపరాలపల్లి లో శుక్రవారం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లో చాపరాలపల్లి పంచాయతీని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేయటం జరిగిందన్నారు. కుమ్మరిపాడు గ్రామ గ్రాపంచాయతీ లో మొత్తం 65ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి తెలిపారు. వచ్చే నెల 15లోపు ఈ పంచాయతీ కీ మంజూరు అయిన ఇండ్లు పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇంటికి సంబంధించి ఇసుక కు కూపన్లు ఇస్తామని, బిల్లులు పూనాదికి లక్ష, రెంటల్ లెవల్ కు లక్ష, స్లాబ్ కు రెండు లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తరువాత మరో లక్ష ప్రకారం నాలుగు దశల్లో లబ్దిదారులకు బిల్లులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లారావు, ఎంపీడీవో రేవతి, డీఈ సుబ్రమణ్యం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకరరావు, నాయకులు పర్వతనేని అమర్నాథ్, కారం సుదీర్, బాల అప్పారావు తదితరులు పాల్గొన్నారు

# సొంతింటి కల నెరవేరుస్తున్నాం

### బడుగు, బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### హామీల అమలులో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు...

### ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





*అశ్వారావుపేట, మార్చి 07, ప్రజాజ్యోతి:*

ప్రతి పేదవాడికి సొంత ఇల్లు నిర్మించుకోవడంలో ఓ కల అని అటువంటి కలలు నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముందడుగు వేసిందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన మండలంలోని పాత రెడ్డిగూడెం గ్రామపంచాయతీలో ఇందిరమ్మ గృహాలకు ఎమ్మెల్యే జారే చేతులమీదుగా శంకుస్థాపన చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటుందని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు. గత ప్రభుత్వం తప్పిదాల వలన ప్రస్తుతం హామీల అమలలో కొద్దిగా ఆలస్యమైన ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి తీరుతున్నామన్నారు. ఈ ప్రజా పాలనలో ప్రజలే నిర్ణయాధికారులని, వారే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని, వారికి అవసరమైన అభివృద్ధి, సంక్షేమాన్ని వారే నిర్ణయించుకొని అందుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, హౌసింగ్ డి ఈ సుబ్రహ్మణ్యం, పలువురు కాంగ్రెస్ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావొద్దు

### ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయాలి

### జిల్లా ఇంటర్ విద్యా అధికారి హెచ్ వేంకటేశ్వరరావు




*భద్రాచలం ,మార్చి 7(ప్రజాజ్యోతి ):*

భద్రాచలం పట్టణంలో ఇంటర్ పరీక్షలు సాగవుగా జరిగుతున్నాయి .విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావొద్దని ,ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి హెచ్ వేంకటేశ్వరరావు అన్నారు . శుక్రవారం భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యా అధికారి హెచ్ వేంకటేశ్వరరావు సందర్శించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం లో మొత్తం 4 పరీక్ష కేంద్రాల లో ప్రశాంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు . 4పరీక్ష కేంద్రాల లో మొత్తం 1553 కు 1495మంది హాజరు అయినట్లు తెలిపారు . 58 మంది గైర్హాజరు అయ్యారని అని తెలిపారు. 4పరీక్ష కేంద్రాలను సందర్శించి విధులు నిర్వర్తిస్తున్న చీఫ్ సూపెరిడెంట్ , డిపార్ట్మెంట్ ఆఫీసర్ లకు తగిన సూచనలు చేసారు . ఈ కార్యక్రమంలో ప్రభుత్వా జూనియర్ కళాశాల ప్రి న్సిపాల్ సుధాకర్ రెడ్డి ,డి ఓ వెంకన్న, కాస్టోడియన్ గరుడాచలం ,ఎక్సమ్ బ్రాంచ్ శ్రీనివాసరావు ,వెంకటనారాయణ, మాన్ సింగ్ , బాలకృష్ణ పాల్గొన్నారు

# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

### ఎంపిడిఓ రేవతి





*ములకలపల్లి, మార్చి 07, ప్రజాజ్యోతి:*

మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఎంపిడిఓ రేవతి ఆకాంక్షించారు. మండల కేంద్రంలో ని గుడ్ షేప్పర్డ్ సిస్టర్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిడిఓ రేవతి హాజరై మాట్లాడారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, బాలికల విద్యను ప్రోత్సహించాలని అన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏది లేదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ భాగ్యలక్షి , ఆర్ ఐ సత్యవతి, పంచాయితీ కార్యదర్శులు మాధురి, రజిత, శ్వేత, హెచ్ ఎం శంకర్, సిస్టర్ నిర్మల, దీప్తి, రాజ్యం పాల్గొన్నారు.